క్లుప్తంగా

నేత్రదాత కుటుంబానికి అభినందన



అభినందన పత్రం ఇస్తున్న సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన భరత్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులు మృతుడి నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ద్వారా దానంచేశారు. ఈ సందర్భంగా గురువారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి సంస్మరణ సభ నిర్వహించి మృతుడి కుటుంబానికి అభినందనపత్రం అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,రమేశ్,చక్రపాణి, రాజు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాహుల్ స్ఫూర్తిని గడప గడపకూ తీసుకెళ్తాం



మాట్లాడుతున్న గోటికార్ కిషన్

మంథని: భారత్ జోడో యాత్రకు మద్దతుగా హాత్‌సే హాత్ జోడోయాత్రను మంథని నియోజకవర్గంలో గడప గడపకూ తీసుకెళ్తామని ఓబీసీ సెల్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు గోటికార్ కిషన్ తెలిపారు. గురువారం మంథనిలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర స్ఫూర్తితో ప్రజల సమస్యలు తెలుసుకుంటాన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మంథని సురేశ్, నాయకులు బాస అశోక్, గడ్డం రాజు, గుండా రాజు, ఇందారపు సదయ్య, బండారి ప్రసాద్, ఊరగొండ గణేశ్ ఉన్నారు.

మహిళా ఎంపీపీ పట్ల ఎంపీడీవో హేళన



రామగిరి: బహుజన మహిళ ఎంపీపీ అయిన తనను ఎంపీడీవో ఇనుముల రమేశ్ హేళన చేస్తున్నాడని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. తనకు చదువు రాదని చుకలన చేస్తూ అడుగడునా అగౌవరపరుస్తూ అవమానిస్తున్నాడని ఆమె కంటతడి పెట్టారు. తనను సంప్రదించకుండా సొంత నిర్ణ యాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒంటెద్దు పోకడలతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎంపీడీవోపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యాసామగ్రి అందజేత



పరీక్షప్యాడ్లు అందిస్తున్న విజయ

సుల్తానాబాద్: పట్టణంలోని పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాల, పూసాల జెడ్పీహెచ్ఎస్‌లోని విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ పరీక్ష ప్యాడ్లు, విద్యాసామగ్రిని డాక్టర్ రేకులపల్లి విజయ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అందించి మాట్లాడారు. శ్రీవాణి విద్యాసంస్థలు వ్యవస్థాపకులు రేగులపల్లి విజయ్‌కుమార్ జయంతి సందర్భంగా శ్రీవాణి విద్యాసంస్థలు నెలకొల్పి విద్యార్థులకు సేవలందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, లయన్స్ ప్రతినిధులు జైపాల్ రెడ్డి, అజీజ్ , హెచ్ఎం శారదా, గీత, పూసాల శశికాంత్, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ఆరేపల్లి మధు విద్యార్థులుఉన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి



బట్ట సంచులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎలిగేడు: ప్లాస్టిక్ రహిత మండలముగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు అన్నారు. ఈ సందర్భంగా సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ పంపించిన బట్టసంచులను ఎలిగేడు గ్రామంలో ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం నాయకులు నక్క కార్తీక్, బొద్దుల వెంకటేశం, సబ్బుసాగర్, లచ్చయ్య, నక్క మల్లయ్య, పాల్గొన్నారు.

ప్రోత్సాహం లేక.. సాగుచేయలేక..

ధర్మారం: ప్రభుత్వ ప్రోత్సాహం లేక ఎటేటా పప్పు దినుసుల సాగువిస్తీర్ణం తగ్గుతోంది. సమృద్ధిగా సాగునీటి వనరులు, పత్తిపంటకు గిట్టుబాటు ధర మార్కెట్లో లభిస్తుండడంతో రైతులు పత్తిసాగుపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో పప్పు దినుసులు పెసర, కంది, మినుము, వేరుశనగ వంటి పంటల సాగు గణనీయంగా తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆరుతడి పంటలు సాగుచేసే రైతులు సైతం కూలీల కొరతతో పాటు కూలీరేట్లు పెరగడంతో ఆరుతడి పంటలకు రైతులు స్వస్తి చెబుతున్నారు.

- తగ్గుతున్న పప్పుదినుసుల సాగు
- విత్తనాలపై సబ్సిడీ ఎత్తివేతే కారణం
- ప్రభుత్వ ప్రోత్సాహం కోసం ఎదురుచూపు



ధర్మారంలో సాగుచేసిన బబ్బెర దినుసుల పంట

ధర్మారం మండలంలోని 29 గ్రామపంచాయితీల్లో 22,500 ఎకరాల్లో రైతులు వివిధ రకాల పంటలు సాగుచేస్తుండగా ఇందులో ఖరీఫ్‌లో 19,500 ఎకరాల్లో వరిసాగు చేస్తుండగా 2,500 ఎకరాలలో పత్తిపంటలు సాగుచేశారు. మిగతా 500 ఎకరాల్లో పప్పుదినుసుల సాగుతో పాటు కూరగాయలు సాగుచేశారు. అదే రబీ సీజన్‌లో 22వేల ఎకరాల్లో వరిసాగుచేయగా 500 ఎకరాల్లో పప్పుదినుసులు, కూరగాయల సాగుచేశారు. ముఖ్యంగా రైతులు వరి, పత్తి పంటల సాగుకే ఆసక్తి చూపుతున్నారు.

సబ్సిడీ లేక..

రాష్ట్ర ప్రభుత్వం గతంలో కంది, పెసర, మినుము, వేరుశనగ పంటల సాగును ప్రోత్సహించింది. విత్తనాలు సబ్సిడీపై అందించడంతో పాటు యూనివర్సిటీకి చెందిన మినీ కిట్లను సైతం ఉచితంగా అందించేది. దీంతో రైతులు పప్పుదినుసుల సాగుపై మొగ్గుచూపేవారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వరి, ఇతర పప్పు దినుసుల విత్తనాలపై సబ్సిడీ పూర్తిగా ఎత్తేసింది. కేవలం రైతుబంధు, రైతుబీమా పథకాలు మినహా ఎలాంటి ప్రోత్సహకాలను అందించకపోవడంతో పప్పుదినుసుల సాగును కారణంగా రైతులు చూపుతున్నారు. ప్రభుత్వం పప్పుదినుసుల సాగును పెంచేందుకు ప్రోత్సహించాలని కోరుతున్నారు. లేకపోతే రానున్న రోజుల్లో పప్పుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

బబ్బెర సాగుచేశా



పప్పుల ధరలు బాగా పెరిగాయి. ఇంటి కోసమని 20 గుంటల భూమిలో సగం బబ్బెర, సగం పెసర్లు సాగుచేశాను. పంటకు పేను పురుగు సోకడంతో మందులు స్ప్రేచేశా. ప్రభుత్వ ప్రోత్సాహం లేక రైతులు పప్పుదినుసుల సాగుచేయడం లేదు. ఫలితంగా పప్పుధాన్యాలకు ధరలు పెరిగి ఆకాశాన్నంటాయి. ప్రభుత్వం ప్రోత్సాహం అందించి ఆదుకోవాలి.

– సామంతుల కోమురయ్య, కటికెనపల్లి

సబ్సిడీ ఇస్తలేరు



ఆరుతడి పంటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైంది. సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడం లేదు. దీంతో వరి, పత్తి పంటలు సాగుచేస్తున్నాం. సబ్సిడీపై గతంలో పల్లి, పప్పు విత్తనాలు ప్రభుత్వం అందించనప్పుడు ప్రతి ఇంటి కోసమని కొంత సాగుచేసేవారు. కానీ రైతులమైన తామే పప్పులను అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది.

– గడ్డం ప్రభాకర్‌రెడ్డి బంజేరుపల్లి

అవగాహన కల్పిస్తున్నాం



ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కానీ రైతులు ముందుకు రావడం లేదు. సబ్సిడీపై విత్తనాలు రావడం లేదు. ఆరుతడి పంటలైన పల్లి, పప్పు ధాన్యాలను సాగుచేస్తే రైతులకు లాభాలుంటాయి. పనిభారం ఎక్కువగా ఉంటుందని ముందుకు రావడం లేదు. మండలంలో ఎక్కువశాతం రైతులు వరి సాగు చేస్తున్నారు.

– పూర్ణిమ, ఏవో, ధర్మారం

ప్రజల ఆరోగ్యంపై సర్కారు శ్రద్ధ

- కంటివెలుగు ఓ వరం..
- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి

పెద్దపల్లిరూరల్/రామగిరి/జూలపల్లి/ఎలిగేడు/రామగుండం: సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని 9వ వార్డులో గురువారం కంటివెలుగు శిబిరాన్ని కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కల్పనతో కలిసి ప్రారంభించారు. కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముత్తారం మండలం ఓడేడ్ గ్రామపంచాయతీలో కంటివెలుగు వైద్యశిబిరాన్ని సర్పంచ్ సిరికొండ బక్కారావు ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. జూలపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లెలో కంటివెలుగు వైద్యశిబిరం నిర్వహించి గ్రామస్తులకు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సంపత్ శిబిరాన్ని పరిశీలించి మందులు పంపిణీచేశారు. ఎలిగేడు మండలంలోని నారాయణపల్లిలో నిర్వహిస్తున్న కంటివెలుగు వైద్యశిబిరాన్ని ఎంపీడీవో శ్రీనివాసమూర్తి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో ఏర్పాటుచేసిన సౌకర్యాలపై వివరాల నమోదు, వైద్యపరీక్షల తీరును అడిగి తెలుసుకున్నారు. ముర్మూర్ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ అనుమల నారాయణ ప్రారంభించారు. గ్రామస్తులు కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ పోతిరెడ్డి కిషన్‌రెడ్డి, వైద్యాధికారి కొట్టే కుమార్, ఎంపీడీవో కలికోట శ్రీనివాసరావు, ఎంపీఓ వేణుమాధవ్, ఉపసర్పంచ్ దేవునూరి భాను, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, కార్యదర్శులు లచ్చయ్య, ఏఎన్ఎంలు సరిత, అనంతరావ్, వైద్యాధికారి నిస్సీ క్రిస్టీనా, సర్పంచ్ కొండాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ సబ్బు శ్రీధర్, సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ రాకేశ్, ఎంపీడీవో యాదగిరి, హెచ్ఎం రవీందర్, వైద్యాధికారి అభినయ్, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీలు, నాయకులు ఎరుకల రమేశ్, మేనేజర్ శివప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, మెప్మా, వైద్యసిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్



వైద్యశిబిరంలో జెడ్పీటీసీ నారాయణ

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని: సీఎం కేసీఆర్ పేదప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్‌లోని తన నివాసంలో ఎల్‌వోసీ చెక్కును అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న 14వ డివిజన్‌కు చెందిన కల్లేపల్లి రవికి చికిత్సనిమిత్తం రూ.2.50లక్షల ఎల్‌వోసీ చెక్కును అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీల గణేశ్ పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సందీప్‌ను ఆయన పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. బాధితుడికి రూ. 5వేలు ఆర్థికసాయం చేశారు.



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే చందర్

సంక్షిప్త వార్తలు

కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన జంబోజు వైష్ణవి, రాపల్లి మహేశ్వరి, యాట సంకీర్తన, మారుపాక పూజకు కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైనట్లు సర్పంచ్ గంటపద్మ తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి కల్యాణ లక్ష్మి పథకంలో రూ.1,00,116 చెక్కులు మంజూరైనట్లు ఆమె పేర్కొన్నారు. నిరుపేదల కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆసరాగా కల్యాణ లక్ష్మి ఆర్థికసాయం అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు, ప్రభుత్వానికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

బహుమతుల ప్రదానం

ధర్మారం: మండలకేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్‌లో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించారు. 2022–23 సైన్స్ ఛాంపియన్ షిప్ కాంపిటీషన్ జిల్లా గవర్నర్ బ్రిలియంట్ స్కూల్ చైర్మన్ సిరిపురం సత్యానారాయణ సమక్షంలో టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలా మొదటి బహుమతి కనిష్క, రెండోబహుమతి హాసిని, అశ్విని గెలుపొందారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతి మనస్రిత, కె.అశ్విత, రెండో బహుమతి కీర్తన విజయం సాధించారు. విజేతలకు గవర్నర్ సత్యనారాయణ నగదుతో పాటు జ్ఞాపికలు అందించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపెల్లి సురేందర్, మామిడిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

కాల్వశ్రీరాంపూర్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్‌లో సీఎం కేసీఆర్ క్రికెట్‌కప్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీదేవి, వైస్ ఎంపీపీ శిరీష, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దేవయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఏఎంసీ మాజీ చైర్మన్ రాంచంద్రా రెడ్డి, నాయకులు కుమార్‌యాదవ్, నవీన్‌యాదవ్, దూపం సంపత్‌కుమార్, దర్శుల రవి,సారంగపాణి, ఖదీర్,క్రీడాకరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ లేక నిలిచిన బ్యాంకు సేవలు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల ఎస్‌బీఐలో ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. గురువారం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు బ్యాంకులో పలు రకాల సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు గంటల తరబడి వేచిచూసి స్వగ్రామాలకు తిరిగి వెళ్లారు. బ్యాంకు సేవలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినియోగదారులు కోరారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

కమాన్‌పూర్: మండలకేంద్రంలోని అన్నివాడల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా కాంగ్రెస్ కన్వీనర్ పెండ్యాల రాజు గురువారం ఎంపీడీవో విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. గ్రామంలో దోమల బెడదతో ప్రజలు రోగాలపాలవుతున్నారని జీపీ సిబ్బందితో వాడవాడల ఫాగింగ్ చేయించి. డ్రెయినేజీల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

యువతకు అండగా బీఆర్ఎస్

సుల్తానాబాద్: యువతకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని పట్టణ యూత్ అధ్యక్షుడు ఎండీ. వాహిద్ అన్నారు. గురువారం 13వ వార్డు యూత్ కమిటీ అధ్యక్షుడిగా పోచవేని భారత్‌ను నియామించారు. మున్సిపల్ పరిధిలో ప్రతీవార్డుకు యూత్ కమిటీలు నియమిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగారెడ్డి, కంకణాల తిరుపతి, పోచవేణి బాలకృష్ణ, కలవేని సతీశ్, యూత్ ఉపాధ్యక్షుడు సురేశ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

చీరలు పంపిణీ



చీరలు అందిస్తున్న దాతలు

మంథని: మంథనిలోని సహాయ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్టు ద్వారా పలువురు దాతల సాయంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మేడగోని వెంకటేష్ తెలిపారు. ట్రస్టు గౌరవాధ్యక్షుడు తూము రవీందర్, కార్యదర్శి బుద్దార్థి సతీశ్, కోశాధికారి కొమురోజు సురేశ్, మాచిడిమిట్టు, ఐతు డేవిడ్ తదితరులు ఉన్నారు.

షుగర్ టెస్టింగ్ కిట్ అందజేత



షుగర్ టెస్టింగ్ మిషన్‌లు అందిస్తున్న శ్రీశైలం

రామగిరి: మండలంలోని కల్వచర్ల జీపీకి బహుజన బీఆర్ఎస్ నాయకుడు కన్నూరి శ్రీశైలం స్వేరో గురువారం రెండు షుగర్ టెస్టింగ్‌కిట్ సర్పంచ్ గంట పద్మకు అందించారు. స్వచ్ఛంద సేవలో భాగంలో సొంతఖర్చుతో తనతండ్రి కన్నూరి మల్లేశ్ స్మారకార్థం షుగర్ టెస్టింగ్ కిట్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఎస్పీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయండి

రామగిరి: ఈనెల 12న హైదరాబాద్‌లోని సుందర య్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల భవిష్యత్ కార్యచరణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం కోరారు. రామగిరి మండలం సెంటినరీకాలనీలోని రాణి రుద్రమాదేవి స్టేడియం ఎదుట అమరవీరుల స్థూపం వద్ద సద స్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈసదస్సుకు తెలంగాణలోని ఉద్యమకారులంతా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, మండల అధ్యక్షుడు భక్తుల శంకర్, మండల ఉపాధ్యక్షుడు బోగే లింగయ్య, మండల ప్రధానకార్యదర్శి తొగరి స్వామి, పట్టణ అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య, ప్రధానకార్యదర్శి తిరుమలరావు, ఉపాధ్యక్షుడు నాగుల కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో పోరాటాలు ఆగవు

- సీఐటీయూ జిల్లాకార్యదర్శి ముత్యంరావు



పోలీస్‌స్టేషన్‌లో వామపక్ష నాయకులు

పెద్దపల్లిరూరల్/కాల్వశ్రీరాంపూర్: ఇళ్ల, ఇళ్లస్థలాల సాధనకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌వద్ద తలపెట్టిన ధర్నాను భగ్నం చేసేందుకు వెళ్తున్న వారిని ముందస్తుగా అరెస్టులు చేస్తే పోరాటాలు ఆగవని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన ధర్నాను భగ్నం చేయడం అవివేకమన్నారు. ప్రభుత్వం మోసపూరిత విధానాలను వీడి పేదలకు మేలు జరిగేలా చూడాలన్నారు. కాల్వశ్రీరాంపూర్ పోలీసులు మంద రాజేందర్‌తోపాటు ఏఐటీయూసీ సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాగమల్ల సురేశ్, సీఐటీయూ మండల అధ్యక్షుడు గట్టయ్య, కార్యదర్శి రాజబాబు, గౌసుద్దీన్, చల్ల రాజయ్య, ప్రశాంత్, సీపెల్లి రవీందర్ తదితరులు ఉన్నారు.

23వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

- డివిజన్ సమస్యలు పట్టించుకోవడం లేదని యువకుల నిరసన
- రిలే దీక్షలు ప్రారంభం



నిరసన తెలియజేస్తున్న యువత

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్‌లోని 23వ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని యువత నిరసన వ్యక్తం చేశారు. గురువారం డివిజన్ భీమునిపట్నంలో స్థానికంగా ఉన్న యువకులు వివేనందుడు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్షలు ప్రారభించారు. స్థానిక కార్పొరేటర్ దాసరి సావిత్రి అనారోగ్యంతో మృతిచెందినప్పటి నుంచి తిరిగి ఎన్నికలు నిర్వహించకపోవడంతో డివిజన్‌లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. డ్రెయినేజీ, శానిటైజేషన్ అస్తవ్యస్తంగా ఉందని ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీక్షలకు సంఘీభావంగా జిల్లా రైతుసంఘం నాయకులు మల్లన్న, సమతా సైనికదళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నగేశ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎండీ. రహీం పాల్గొని మద్దతు తెలిపారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని రమేశ్, సురేశ్, అశోక్, సంజీవ్, రాకేశ్, శంకరమ్మ, సత్యమ్మ తెలిపారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ వేడుకలు



అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జ్యోతినగర్: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని దుర్గయ్యపల్లె ప్రభుత్వపాఠశాలలో పీఆర్‌టీయూ అధ్యక్షుడు రాపోలు జనార్దన్‌రావు, ప్రధానకార్యదర్శి ఆడెపు రవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుంటుందన్నారు. అనంతరం జాతీయస్థాయి అవార్డులు అందుకున్న అంజన్‌కుమార్, గోపీకృష్ణ, స్టేట్ అసోసియేట్ అధ్యక్షుడు శోభన్‌రావుకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఆకులరాజన్న, రఘు, సతీశ్‌బాబు, శోభన్‌రావు, శంకరయ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న తిరుపతిగౌడ్

రామగుండం: ప్రజా సమస్యలపై ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులను, ఎమ్మెల్యే తన అనుచరులతో అనుచిత వ్యాఖ్యలు చేయించడం సరికాదని అంతర్గాం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి తిరుపతిగౌడ్, పెద్దంపేట కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఊరేటి మహేశ్ అన్నారు. గురువారం అంతర్గాం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు, మండలంలోని పలుగ్రామాల్లో పట్టాలిప్పించే అంశాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శాసనసభలో మాట్లాడాలని, కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం కోరారని, దీనికి స్పందించి పనిచేయాల్సిందిపోయి ఎదురుదాడికి దిగుతూ, వ్యక్తిగతంగా విమర్శిస్తూ, రెచ్చగొట్టేందుకు యత్నించడం సరికాదన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. ఇప్పటికైనా పట్టాలు ఇప్పించి హామీని నిలబెట్టుకోవాలి డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నాడేం అంజయ్య, వేముల రమేశ్, పల్లె రవీందర్, బైరి సురేశ్‌గౌడ్, తమ్మనవేని కుమార్‌యాదవ్, శంకర్‌నాయక్, సందనవేణి శేకర్, బీరెల్లి ప్రశాంత్, లైసెట్టి మహేశ్ పాల్గొన్నారు.

యువతి వివాహానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న ధరణి క్లబ్ సభ్యులు

ధర్మారం: మండలకేంద్రానికి చెందిన బొల్లి సంధ్య వివాహానికి ధరణీ క్లబ్ చేయూతనందించింది. అనాథ అయిన సంధ్య వివాహానికి ధరణి క్లబ్ సభ్యులు పుస్తెమెట్టెలకు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ధరణి క్లబ్ అధ్యక్షురాలు కామని మంజుల, కార్యదర్శి తన్నీరు పద్మ, కోశాధికారి నాడేం విద్య, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ సామ ఎల్లారెడ్డి, జోన్ చైర్‌పర్సన్ రాజేందర్, జిల్లా చైర్‌పర్సన్ డాక్టర్ శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



బోనాలతో వెళ్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. పంబాల పూజారుల డప్పుచప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి పోచమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. శోభాయాత్రలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ రఘువీర్‌సింగ్, జ్యోతిబసు, యాదవ సంఘం నాయకులు జేకే.యాదవ్, దాడి నాగరాజు, మల్లేశం, అమ్ముల గంగయ్య, సందవేని రాజయ్య, కులపెద్దలు పాల్గొన్నారు.

పట్నాల ఉత్సవాలకు ముస్తాబైన ఎల్లమ్మతల్లి ఆలయం



ఎలిగేడు: గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీరేణుక –ఎల్లమ్మతల్లి ఉత్సవాలకు ఎలిగేడు మండలం ధూళికట్టలోని తాటివనంలో ఎల్లమ్మ తల్లి ఆలయం రంగురంగులతో దేవతామూర్తుల బొమ్మలతో ముస్తాబైంది. ఎల్లమ్మతల్లి పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12న ఆదివారం పోచమ్మతల్లి బోనాలు, 14న మంగళవారం సాయంత్రం ఎల్లమ్మతల్లి బోనాలు 15న బుధవారం ఎల్లమ్మతల్లి లగ్నపట్నం, 16న గురువారం నాగవెల్లి పట్నం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గౌడసంఘం అధ్యక్షుడు భూసారపు నర్సయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు పూదరి వెంకటేశంగౌడ్, కార్యవర్గసభ్యులు తెలిపారు.